# పండుగ

## శ్రీమతి ఆర్. వసుంధర

ఒకప్పుడు నేను జీవించివుండే దాన్ననీ, ఆశల్లో ఉద్రూత బాగుతూ ఆనందించేదాన్ననీ, భవిష్యత్తు స్వర్గలోకంలా మెరుస్తూ మురిపిస్తూ వుండే దనీ యింకా నాకు గుర్తున్నది. అమ్మా, నాన్నగారూ, పిల్లలం ముగ్గురం ఎంతో ఆనందంగా ఉండేవాళ్లం. నేను లా, శ్యామల యం యస్సీ, సుందరి డాక్టరు కోర్సూ చదివాం శ్యామల చక్కగా డాన్సు చేసేది సుందరి బాగా పాడేది. నేను తెలివిగలదాన్ని. 'ఆడపిల్ల లయితేనేం, రత్నాలు' అనేవారు అందరూ ప్రపంచమంతా తీసికట్టుగా మా పాదాల ముందున్నంత గర్వంగా ఉండేవాళ్లం ఇప్పుడు నాన్నగారు లేరు అమ్మలేదు 'మేము' లేము ముగ్గురు అక్కా చెల్లెళ్లం ఎవరి సంసారాలు వాళ్ళు చూసుకుంటూ, ఒకరితో ఒకరికి ఎక్కువ సంబంధం లేకుండా వున్నాం. ఆ ధీమా, గర్వం, ఆనందం ఏమైపోయాయో తెలియదు ముగ్గురం సామాన్యపు సంసార పక్షపు స్త్రీలమైపోయాము.. ..అది నా బాధకు కారణం కాదు.... .కాని యిప్పుడు నన్నావరించివున్న నిస్పృహ, నిస్సత్తువల్లోంచి ఒక్కోసారి గతం జ్ఞప్తికి వచ్చినప్పుడు యీ భేదం గుర్తుకు వచ్చి ఆశ్చర్యం కలుగుతుంది నేను జీవించటం, ఆశించటం, ఎప్పుడు మరచిపోయానో తెలియదు. జీవించటం, ఆశించటం అనేవి రెండు వేర్వేరు విషయాలా? నాకేవీ తెలియటం లేదు!

ఇవ్వేళ సంవత్సరాది పండుగ. అందరూ యిండ్లు రంగులతో మామిడాకులతో అలంకరించుకొని, తలంటు స్నానాలుచేసి, క్రొత్త బట్టల్లో అర్థం లేని కోలాహలం చేసుకుంటున్నారు ఆయన స్నానం కానిచ్చుకుని, ఇస్త్రీ బట్టలు వేసుకుని, పైన కూర్చున్నారు పేపరుచూస్తూ పండుగనాడు కొత్త బట్టలు వేసుకోవటం యిష్టం లేదుట! ఎనిమిది గంటలైంది పదేళ్ల బాబు నిద్రమంచంమీదనుండి యింకా లేవలేదు అయిదేళ్లపాప యానాదివాళ్ల పిల్లల్తో ఆడుకోవటానికి వెళ్లింది. 'వెనకింటి చౌదరిగారి పిల్లలకి ఆటలు రావు. శాస్త్రిగారి పిల్లలు కొడతారు. యానాది పిల్లలు పాపమ్మా అంటూ బాగా ఆడతారు' అంటుంది. మురికి పిల్లల్తో ఆడవద్దన్నకొద్దీ వాళ్ల సుగుణాలు, వాళ్ల గొప్పదనం జాస్తిగా కనబడుతున్నాయి పాపకి. నిజం చెప్పాలంటే అందులోనూ కొంచెం నిజమున్నదని నాకూ అనుమానమే

నేను కాఫీ త్రాగి మామూలు యింట్లో నిస్సత్తువగా కూర్చునివున్నాను. వాళ్లకి తలంట్లు కానిచ్చి—పోసుకుంటే—తరువాత నేనూ స్నానం చెయ్యొచ్చని కూర్చున్నాను. ఇల్లుమాత్రం కడిగించాను. రంగులూ, ముగ్గులూ, మామిడాకులూ అలంకరించలేదు. అవన్నీ అర్థంలేని పిచ్చిగా అన్పిస్తాయి అంతగా పెట్టే ముగ్గూ అరగంటలో పాదాలక్రింద తేమతో మట్టిలో కలిసిపోయి రొచ్చుగా తయారవుతుంది. సాయంత్రానికి మామిడాకులు ఎండిపోయి చెత్తగా వేళ్లాడుతుంటాయి. ఇల్లు కడిగించటంలో శుభ్రత అని అర్థం ఉందిట. మా యిల్లు వారానికోసారి బూజు దులపబడి కడిగించబడి శుభ్రంగా ఉంటుంది. అయినా సాటి మానవులతో సంబంధం కొంచెమైనా ఉండాలని మళ్లీ కడిగించాను వేపపూత తెప్పించాను. 'జీవితం వివిధానుభూతుల కలయిక' అనుకున్నా సరిపోతుంది. షడ్రుచులతో పోలికతెస్తే తప్ప తెలియలేని క్లిష్ట విషయం కాదు. కడుపు శుభ్రం చేస్తుంది అంటున్నారు. ఇందులో కొంత అర్థం ఉన్నది. కాని మా కడుపులు శుభ్రంగా పని చేస్తున్నాయి. ఇప్పుడు పండుగలనేవి అర్థంపర్థంలేని ఆచారాలు. పాతకాలపు అలవాట్లతాలూకు శవాలు. ఇలాంటి అపసవ్యపు పనులు చెయ్యాలంటేనూ మనసొప్పదు మానాలంటేనూ మనసు ఒప్పదు. అందుకే యీ నిస్సత్తువ. రోజూ యీపాటికి పిల్లలూ నేనూ స్నానం చేసేవాళ్లం. యివాళ ముగ్గురం అలాగే ఉండిపోయాం. ఆయన రోజూ తొమ్మిదికి చేసేవాళ్ళు. 'ఎంతైనా పండుగ కదా' అని ఏడున్నరకే కానిచ్చుకున్నారు యివ్వాళ. ఈ యిల్లూ ఆ పండుగలాగే అర్థం లేకుండా ఉన్నది.

ఇదివరకు బాబు చిన్నపిల్లవాడుగా వున్నప్పుడు పండుగలు అందరిలా ఉత్సాహంగానే చేసేదాన్ని. అన్నిట్లోనూ అర్థంకోసం వెతికేదాన్నికాదు. అనాది నుంచీ వస్తున్న అలవాట్లు, అవి కల్పించే ఆనందమయ జగత్తు, వాటిలో వున్న పరమేశ్వరభావం—నే నెరిగిన యివన్నీ నా బిడ్డకు కావాలని చేశాను. వాడు మంచి పిల్లల్తో ఆడుకున్నాడు. బాగా చదువుకుంటున్నాడు. పాపలాగా ప్రతి దానికీ ఎదురువాదం చెయ్యడు. కాని పెద్ద వాడవుతున్నకొద్దీ వాడిలో ప్రస్ఫుటమవుతూ వస్తున్న Passive Resistance నాకు ఆశ్చర్యం కల్గించింది ఎక్కడో పొరబాటు ఉన్నది అనుకున్నాను. మంచి అన్న చట్రంలో బిగించి వాడి స్వాతంత్ర్యాన్ని అరికట్టి అన్యాయం చేశానా అనిపించింది. ఆలోచించగా మంచి అన్నదానికి స్వతహాగా విలువ ఉన్నదో లేదో నాకు తెలియ లేదు మంచి చెడ్డల్లోనూ, తప్పొప్పుల్లోనూ దాక్కొని లేవేమో అర్థమూ, సత్యమూ, దేవుడూను! ప్రపంచమంతా అర్థంలేని కలగాపులగపు వ్యవహారంగా కన్పించింది. నేను ఎవరో, ఎటు నడుస్తున్నానో నేను ఉన్నానో లేదో నాకు తెలియటంలేదు

స్వభావతః పాప మంచిపిల్ల. భయం ఎరగదు. మాటిగా అలోచిస్తుంది నాకే తెలియని తప్పొప్పులు దానికి నేను చెప్పలేదు. ప్రస్తుతం అది యానాది పిల్లల్తోనే ఆడుతుంది అనకూడని మాటలన్నీ అంటుంది. నేరేడు పండ్లూ, రేగుపండ్లూ, జామపండూ, సీతాఫలాలూ, వెలక్కాయలూ, చెట్లూ—ఏవి దొరికితే అవి ప్రీతిగా తింటుంది అన్నం మాత్రం పరమశత్రువు. పాపది Active Resistance ఇద్దరు పిల్లలూ రెండు రకాలైన కొరకరాని కొయ్యలు ప్రొద్దున్నే నీళ్లు పోసుకొమ్మన్నందుకు ఒక్కళ్ళూ యింతవరకు చేతికి అందలేదు. ఇది ఒక కుటుంబం అనుకోవటానికి ఏమాత్రం వీల్లేకుండా ఉన్నది నలుగురు వ్యక్తుల సముదాయం అనుకోవలసిందే

పాప సుడిగాలిలా పరుగెత్తుతూ వచ్చింది 'ఊళ్లో వాళ్ళందరూ, చెంచీవాళ్ళు గూడా మామిడాకులు కట్టుకున్నారు మనం ఎందుకు కట్టుకో లేదు?' అన్నది. 'ఆ మామిడాకుల్లో నీకేమైనా అందం కనపడ్డదా? అందరూ స్నానాలు కానిస్తే నీ వెందుకు రాలేదు?' అన్నాను పాపకు ఆత్మాభిమానం బాగా దెబ్బతిన్నది నాకు అందకుండే దూరంలో బయటికి పరుగెత్తటానికి వీలుగా నిల్చుని 'గాడిదా, దున్నపోతూ, కెక్కాబిక్కీ' అన్నది నాకో అనుమానం వచ్చింది 'అన్నీ తెలిశాయిగాని కెక్కాబిక్కి అంటే ఏమిటే?' అన్నాను. 'నీ మొఖం' అనేసి పారిపోయింది 'ఈ పిల్లకి ఎప్పటికైనా బుద్ధివస్తుందా', అనుకుంటూ బాబును లేవటానికి వెళ్లాను. పావుగంట లేపాక అటునుంచి యిటు తిరిగి పడుకుంటూ, 'పండగనాడు ఎక్కువ సంతోషంగా ఉండాలా, తక్కువగా ఉండాలా? కాస్సేపుండి లేస్తాను' అన్నాడు అదీ నిజమే ననుకొని వచ్చేశాను. ఈ పండుగ పూర్తిగా అర్థంలేని వ్యవహారం అయిపోయింది పండుగనే కాదు, ఏ పనీ చెయ్యలేను నేను. నా మనసు ఏదో స్తబ్ధతలో చిక్కుకుపోయింది నన్ను నిర్లిప్తత ఆవరించింది........

భోజనాలు కాగానే బాబు పరుగెట్టుకుంటూ వచ్చాడు. నాన్నగారు యిప్పుడే కావలి వెళ్దామన్నారు. తొందరగా.....' అనేసి పరుగెట్టాడు. విషయం

అర్థంకాని, ఆశోలేశంగాని లేని నిరుత్సాహజనకమైన నిస్సారమైన రాతినేల. ఎక్కడా పూరుష్ప జాడలేదు సూర్యుడు వేడిమిని కోల్పోయి చల్లబడిపోతున్నాడు.... ఇంతలో బాట వంపు తిరిగి నాలుగు పూరిళ్ళు కన్పించాయి. అదే జొన్నవాడ ఒక రాతిగుట్టకావలగా దాక్కొని వున్న చిన్న గుడి మా గమ్యస్థానం అని తెలిసింది ఈ అస్తవ్యస్తపు ప్రయాణం ఒక కొలిక్కి వచ్చినా, యింత సేపటి నుండీ పడిన విసుగులోంచి మనసు కోలుకోలేదు అమ్మవారిని చూడాలన్న ఆసక్తి ఏమాత్రం లేదు ఈ ప్రయాణం అర్థంలేనిదిగా నిర్హేతుకంగా తోచింది ఏదో నిస్పృహ, నిర్లిప్తత మనసును ఆవరించింది

గుడి బయటికి కన్పించినంత చిన్నదిగా లేదు లోపల. పాతిక మంది వరకూ భక్తులు ఆవరణలోనే వున్నారు. ఒకామె బాహ్యస్మృతిలేనట్టుగా కన్నీరు కార్చుకుంటూ పెద్దగా దేవీనామ సంకీర్తనం చేస్తూ ప్రదక్షిణం చేస్తోంది ఇద్దరు దంపతులు కాబోలు పొర్లుదండాలు పెడుతున్నారు మిగతావారు పూజాద్రవ్యాలు ముందిడుకొని దేవి కృపారసాన్ని గురించి చెప్పుకుంటూవున్నారు

ఇంకా పూజారి రాలేదు గుడి ఆవరణ నంతా పరిశీలిస్తూ చుట్టూ తిరిగాం ఓ ప్రక్కగా వెలుపలికిగా వున్న పాకిట్లోకి వెళ్ళి తొంగి చూశాం ఆ నిర్లిప్తతలో ఆశించకుండా ప్రత్యక్షమైన అద్భుతసుందర దృశ్యం చూసి అవాక్కులమై నిబ్బరపడిపోయాం ఆలోచన స్తంభించి పోయింది కాలం నిలిచి పోయింది — మా ముందర క్రిందుగా ఎర్రాలమైన పెద్ద ఇసుక మేటల మధ్యలో సన్నని పాయలుగా వినోదంగా ఆడుకుంటున్న నీటి జాలు— పడమటివైపున అస్తమిస్తున్న సూర్యుడి నుండీ పెన్నలోనికి ప్రవహిస్తున్న పరమ సుందరమూ అద్భుతమూ అయిన వివిధ వర్ణ సముదాయమైన తేజస్సు— సూర్యుడే తేజస్సై, పెన్నదై, స్తబ్ధతలోంచీ జీవంలోనికి ఒక్కసారిగా గెంతిన మనస్సు ఆనందఝరియై ప్రవహించింది ప్రపంచంలోని సర్వశక్తుల్నీ పరిహరించుకొని నిర్లిప్తతను పొందిన కాంతిమూర్తి సచ్చిదానందుడు యీ మూలకు దాక్కొని అకస్మాత్తుగా ప్రత్యక్షమైనాడు! మనస్సు కల్పితమైన సృష్టి రహస్యం ముందు నిల్చున్నట్టుగా అందరానిదేదో అక్కడ నిక్షిప్తమై యున్నట్టుగా, ఆద్యంతాలు లేని కాలంలో అనంతమైన విశ్వంలో మనిషి దేనికోసం వెతుకుతున్నాడో అది ఎదురైనట్టుగా ప్రాణప్రదంగా నిలుచుండిపోయాం ఏదో అలౌకికమైన ఆనందం శరీరాన్ని ముంచెత్తింది

'పూజారి వచ్చాడు అమ్మవారికి పూజ జరుగుతోంది' అన్న హెచ్చరికతో కదిలి గుళ్ళోకి వెళ్ళాం కామాక్షిదేవి— జగన్మాత— ప్రసన్న వదనంతో నిల్చున్నది. ఆమెలో పొంగులు వారుతున్న ప్రసన్నత నా మీదికి ప్రవహిస్తోంది.... అన్ని ప్రశ్నలకూ సమాధానం, అన్ని సమస్యలకూ కీలకం యిక్కడే వున్నది..... ఆమె ప్రేమమూర్తి ఆమె వరదాయిని. ఈ సృష్టి అంతా ఆమె కరుణ... ఆ నాటి జ్ఞాపకంతో ఆ నాటి ఆనందం, స్వేచ్ఛ నాలో లేచాయి

'మీరు ఎప్పుడైనా జొన్నవాడ వెళ్ళారా? చాలా దగ్గర్లో వున్నారు. అక్కడ కామాక్షమ్మ పిలిస్తే పలుకుతుందంటారు' అన్నాను

ఆమె ఆసక్తితో నా వైపు తిరిగింది. 'అవున్లేమ్మాయ్, నేనూ యీ విషయం విన్నాను. ..... వెళ్ళామనుకున్నాం కూడా ఒకటి రెండుసార్లు... కాని పడలేదు. తోడ్కొని మంచిది కాదంటారు.... అంటూ గొంతు బాగా తగ్గించి అసలు విషయం ఏమిటంటే నమ్మా.. పరాయి చోటికి వెళ్ళి ఒక్క రోజైనా వుండటం నాకు వీలుకాదు... ఆ కమోడ్ లేకుంటే బయటికి వెళ్ళలేను' అన్నది.

ఆమె పరిస్థితికి నాలో సానుభూతి కలిగింది 'పాపం, ఆమె వెళ్ళలేదు' అనుకుంటూ వుండగానే నాలో గొప్ప నవ్వులాంటిది పుట్టింది అదుపులో లేకుండా అది నన్ను వశపరచుకొని వెల్లువగా బయటికి వచ్చింది అపరిమితంగా నవ్వాను . మనిషికీ దేవుడికీ మధ్యగా నిలుచున్నది ఒక్క కమోడ్!.... అలవాట్లూ, ఆశలూ, భయాలూ, ఆచారాలూ, ప్రపంచం—అన్నీ కలిసి ఒక పెద్ద కమోడ్‌లా కన్పించాయి

'అందరికీ అదే చిక్కు అందరూ కమోడ్‌లో చిక్కుబడి పోయారు... దాన్ని వదిలి అవతలికి వెళ్ళలేరు' అన్నాను నవ్వుతూ

నా నవ్వును చూస్తున్నకొద్దీ ఆమె ముఖంలో మార్పు వచ్చింది ఆమెలో సానుభూతి లోపించి కాఠిన్యం ప్రవేశించింది. కొంత అనుమానంగా, కొంత కోపంగా నన్ను చూస్తూ 'అందరికీ కమోడ్‌లు వుండవుగా' అన్నది

ఆమెను చూస్తున్న కొద్దీ నాకు యింకా యింకా నవ్వు వచ్చింది ఆమెను షాక్ చెయ్యాలన్న ఆపరాని కోరిక కలిగింది

'ఎవరెవరి కమోడ్‌లు వాళ్ళవండి మేము కాన్వెంటులో వున్నప్పుడు అక్కడ డార్మిటరీలో కక్కుసుదొడ్డి లేదు రాత్రిపూట పిల్లలు అవసరంగా వెళ్ళాలంటే వుపయోగించటానికిగాను బాత్‌రూములో ఒక బకెట్ పెట్టేవాళ్ళు. దాంట్లో సగానికి నీళ్ళుండేవి ఎవరైనా దానిని వాడుకున్నప్పుడు ఆ బకెట్ లోంచి టప్ టప్‌మంటూ పైకెగురుతున్న నీళ్ళు తగలకుండా తప్పించుకోవడానికి సర్కస్ చెయ్యాల్సి వచ్చేది అక్కడి కక్కుసు దొడ్డి కంటే యీ బకెట్ వ్యవహారమే శుభ్రం అనుకునే వాళ్ళు రాత్రిళ్ళు నేను వాళ్ళ బాధ చూశాను. ఎవరెవరి కమోడ్‌లలో వాళ్ళు చిక్కుబడి వున్నారు కదూ' అన్నాను

ఈ వ్యుత్పన్నం యిస్తున్నంతసేపూ నవ్వు తెరలుతెరలుగా వచ్చి నన్ను వూపేసింది జుగుప్సాకరమైన నా వర్ణన వింటున్న ఆమె ముఖం రంగులు మారింది కాళ్ళు వణుకుతున్న పరిమితిలో 'లక్ష్మీ, యీ అమ్మాయిని గెస్ట్ రూంకు తీసుకెళ్ళు' అంటూ లబ్బున పైకి లేచింది పెద్దమ్మగారితో యింటర్వ్యూ ముగిసింది

ఇంకో బంధువులామె మమ్మల్ని గదిదాకా దిగబెట్టి వెళ్ళింది. ఎన్ని మర్యాదలూ యిదివరకే జరిగినా పెద్దమ్మగారితోటి యింటర్వ్యూ తలవనైనా యిహ నాకు కన్పించదు రాత్రి అయింది

రాత్రికి గెస్ట్‌రూంలో పడుకున్నాం

'మీ తాతగారికి వేపకాయంత వెర్రి వుండేదిట కదా . ఇంకాక మీ పెద నాన్నగారు గుర్తుకు తెచ్చుకున్నారు' అన్నారాయన నవ్వుతూ.

'అది నాకు వారసత్వంగా వచ్చిందని చెప్పలేదా' అన్నాను.

'అహహా నాకు చాలా పెద మనుష్యులు' అన్నారు

నా ప్రక్కలో పడుకున్న పాప వుత్సాహంగ లేచి కూర్చుని 'నాన్నా... అమ్మకి పెద్ద గుమ్మడికాయంత పిచ్చి వున్నది' అన్నది మిగతా యిద్దరూ ఆ మాటలు నిజమేనని సమర్థించారు

నా మీద వున్న పాప చేతులు మల్లె పువ్వుల సంకెళ్ళలా తేలిగ్గా వున్నాయి. మా యింట్లో వుండే మిగతా ముగురు మనుష్యుల మధ్యనా వుండటమే నాకు పండుగంటే అనుకున్నాను

పెద్ద పెద్ద కిటికీల్లోంచి ఆకాశం ముక్కలు ముక్కలుగా కన్పిస్తోంది. ఈ ప్రపంచాన్ని యింత అందంగా ఎంతో ప్రేమతో రచించాడు పరమేశ్వరుడు. నా మనసు ప్రశాంతంగా వున్నది... రేపటి ఉగాది పండుగ